సచిత్ర - సాహిత్య ('e')పత్రిక

# కిటికి

గౌరవ సలహాదారులు :
ఎస్. వీరయ్య
డా॥ నలిమెల భాస్కర్
డా॥ యాకూబ్
డా॥ రఘు
కె. ఆనందాచారి

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్
www.navatelanganabooks.com
Available @ amazon & Flipkart

సంపాదక వర్గం :
జి. విజయరావు (ప్రధాన సంపాదకులు, నవతెలంగాణ పబ్లిషింగ్‌హౌస్)
కె. చంద్రమోహన్ (ఎడిటర్, కిటికి)
తంగిరాల చక్రవర్తి (వర్కింగ్ ఎడిటర్, కిటికి)
కె. సంగీత (వెబ్ ఎడిషన్ ఇన్‌ఛార్జి, కిటికి)

జనవరి- ఫిబ్రవరి-2021 బులిటెన్-నెం. 3


సంపాదకీయం

## తెలుగెత్తిన బెంగాల్

ఇటీవల తెలుగును అధికారభాషల్లో ఒకటిగా బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఖర్గపూర్ ప్రజల చిరకాల వాంఛ వల్ల “తెలుగుకు అధికార భాష’ హోదా రావడం అభినందనీయం. బెంగాల్‌లో పదికి పైగా అధికార భాషలున్నాయి. అజంతా భాషగా అమ్మభాషగా తెలుగు భాష దాదాపు 2,400 సం॥ నుండి గొప్పగా విరాజిల్లుతోంది. 12 అధికార భాషలు బెంగాల్‌లో నేడు నెలకొన్నాయి. మైనార్టీ ప్రజల భాషాభివృద్ధులకోసం చేసిన కృషీ మంచిదే. హిందీ-ఉర్దూ-పంజాబీ, ఆంగ్లం, గుర్ఖాల్యాండ్ “రాజవంశ” కాంతాపుర లాంటి భాషల సరసన “తెలుగు”కు అధికార భాష హోదాలో వెలుగొందుతోంది. అతి ప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. భారత ప్రభుత్వం తెలుగు, సంస్కృతం, తమిళం, కన్నడ భాషలకు ప్రాచీన హోదా గుర్తింపు ఇచ్చి గౌరవించింది. మెన్న అమెరికా ఎన్నికల్లో ఆరుగురు తెలుగు వారు పోటీ చేసారు. సెనెట్ సభ్యులైనారు. “ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్” అన్నారు. తెలుగు భారతదేశంలో మొన్నటిదాకా అత్యధిక మంది మట్లాడే భాషల్లో ద్వితీయ స్థానంలో ఉంది. మన తెలుగు పాలకులు, పాఠశాల స్థాయిలో ఆంగ్లం ప్రవేశం వల్ల తెలుగు వెనక్కి నెట్టబడింది. భాషలన్నింటిలో తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవరాయలు అన్నా! “సుందర తెలుగు” అని సుబ్రహ్మణ్య భారతి అన్నా, తెలుగు మాధుర్యాన్ని గ్రోలే వారికే తెలుగు భాష విలువ తెలుస్తుంది. ద్రావిడ భాషా వర్గంలో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మళయాళ, గోండీ లాంటి 85 భాషలున్నాయి. మన తెలుగు గడ్డ అంతర్జాతీయ భాషా కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం.. నూరు కోట్ల నిధులు కేంద్రం నుండి రాబట్టుకోవడం మన తెలుగు వారందరి కర్తవ్యం కావాలి! మాతృభాషాదినోత్సవాలు సంవత్సరానికి ఒక్కరోజు జరపడం కాదు నిత్యం తెలుగులోనే మాట్లాడదాం.. తెలుగులోనే రాద్ధాం.. తెలుగెత్తి జై కొడదాం!

-ఎడిటర్ ..

## ఈ పేజీకి మీరూ రాయవచ్చు!

మీరు చదివిన మంచి పుస్తకం - ఆ పుస్తక పబ్లిషర్ - పేజీలు - ప్రైస్ (వెల), లభించు చోటు తెలుపుతూ రాయండి. కాంపిటేటివ్ బుక్స్ వివరాలు రాయండి. అలాగే రాబోయే తరం రచయితలకు, కవులకు, విమర్శకులకు - పెద్దలకు, పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు, వివిధ వ్యాధులతో బాధపడే రోగులకు, కొత్త దంపతులకు, ఇలా పలు వర్గాలు గల ప్రజలకు ఏయే పుస్తకాలు (మంచివి - తప్పనిసరిగా చదవాల్సినవి క్లుప్తంగా 'e' పేజీకి వివరాలు తెలుపుతూ రాయండి. వ్యాసంతో పాటు మీ ఫొటో - చిరునామా - వాట్సప్ నెంబర్ (ఫోన్) తెలపండి.

మా చిరునామా : 'e' పేజీ - కిటికి,
నవతెలంగాణ పబ్లిషింగ్‌హౌస్
ప్లాట్ నెం. 21/1, ఎమ్.హెచ్. భవన్,
ఇండస్ట్రియల్ ఏరియా అజామాబాద్,
హైదరాబాద్ - 500020.
ఫోన్ /వాట్సప్ : 9490099350



ఉత్తమ కథా పురస్కారం అందుకుంటున్న కె.ఆనందాచారి

కిటికి నివాళి

# "కరోనా కాటేసిన కవులు, రచయితలు, మేధావులు"

2020 నుండి 2021 ఫిబ్రవరి దాకా తెలుగు నాట ఎందరో ప్రముఖులు కన్నుమూసారు. కరోనాతో, గుండె జబ్బులు ఇతర సమస్యలతో మన నుండి దూరమైన ఆయా రంగాల్లోని ప్రముఖులకు "కిటికి" నివాళులర్పిస్తోంది.

బి.హనుమారెడ్డి (రచయిత), ఎ.పి. విఠల్(కమ్యూనిస్ట్), దేవిప్రియ (షేక్ ఖాజా హుస్సేన్), శాంతాసుందరి (అనువాదకురాలు), పొత్తూరి వెంకటేశ్వరరావు (ఎడిటర్), ఉ.సాంబశివరావు (సామాజిక వేత్త), ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం(సినీ గాయకుడు), వంగపండు ప్రసాదరావు (వాగ్గేయకారుడు), జీడిగుంట శ్రీరామచంద్రమూర్తి (కథకుడు), ఏడిద గోపాలరావు (ఆకాశవాణి), ఎన్‌వివిఎల్ నాగరాజు (ఢిల్లీ తెలుగు అకాడమీ), జయప్రకాష్‌రెడ్డి (సినీనటులు), శోభానాయుడు (కూచిపూడి నృత్య కారిణి), రావి కొండలరావు (సినీ నటులు), బండారు కరుణాకర్ ప్రసాద్ (కథా రచయిత), అంకిత కేశవులు (కవి), కొమ్మారెడ్డి కేశవరెడ్డి (రచయిత), నిసార్ (ప్రజా నాట్యమండలి గాయకుడు), కె.సదాశివరావు (కథకుడు), కందుకూరి వెంకట మహాలక్ష్మి (రచయిత్రి), ముత్యాల ప్రసాద్ (ఎడిటర్ – విశాలాంధ్ర), రాపాక ఏకాంబరా చార్యులు (కవి), ఏలేశ్వరపు నాగభూషణా చార్య (కవి), నూనెల శ్రీనివాసరావు (రచయిత), గొట్టి పర్తి యాదగిరిరావు (కవి), సురభి జమునా రాయలు (నటి), వెన్నెలకంటి (సినీకవి), దొరైస్వామి (సినీ నిర్మాత), వాసాల నరసయ్య, జి.ఎస్ రామకృష్ణ, సి.ఆనందరామం లాంటి తెలుగు ప్రముఖులు, దబ్రాల్, సతీష్ చతుర్వేది లాంటి హిందీ కవులు మృత్యు వాత పడ్డారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో 9 వేలకు పైగా ప్రజలు మృతి చెందారు. వారికి నివాళులు. 16-01-2021 నుండి దేశవ్యాప్తంగా కరోనా వాక్సిన్ ప్రజలకు పెద్దస్థాయిలో వేస్తున్నారు.

# నేషనల్ బుక్‌ట్రస్ట్..తొలి తెలుగు ఎడిటర్..ఉషారాణి కన్నుమూత

నేషనల్ బుక్ ట్రస్ట్ తెలుగు విభాగం తొలి ఎడిటర్, రచయిత్రి ఉషారాణి భాటియా (89) కన్నుమూశారు. తొలి తరం సినీ, రంగస్థల నటి కొమ్మూరి పద్మావతీ దేవి చిన్న కుమార్తె. ప్రసిద్ధ రచయిత చలంకు స్వయానా తమ్ముడి కుమార్తె. మరో ప్రసిద్ధ రచయిత కొడవటిగంటి కుటుంబరావుకు మరదలు. పద్మావతీ దేవి పెద్ద కూతురు వరూధినిని కొడవటిగంటి కుటుంబరావుకు ఇచ్చి వివాహం చేశారు. ఉషారాణి చెన్నైలో పుట్టి పెరిగారు. మద్రాసు యూనివర్సిటీలో న్యాయ శాస్త్రం అభ్యసించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సలహా మేరకు ఢిల్లీలోని సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఆంగ్ల పత్రికకు అసిస్టెంట్ ఎడిటర్‌గా పనిచేశారు. అనంతరం నేషనల్ బుక్ ట్రస్ట్ తెలుగు శాఖ తొలి ఎడిటర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1990లో పదవీ విరమణ పొందారు. తొలినాళ్లలో ఆంధ్రపత్రికలోనూ పనిచేశారు.

**బాల సాహిత్యాన్ని తెలుగుకు చేరువ చేసి..**



బాలల సాహిత్యంలోని జాతీయ, అంతర్జాతీయ ఉత్తమ రచనలను తెలుగు పాఠక లోకానికి పరిచయం చేసిన ఘనత ఉషారాణికి దక్కుతుంది. ఆమె కొన్ని కథలు, **'అడవిలో చిన్నారి'**, **'తండ్రీ కూతురు'**, **'అరుణోదయం'**, **'ప్రతీకారం'** తదితర నవలలు రాశారు. ఆమె రాసిన కథలు **'వంతెన'** కథా సంపుటిగా వెలువడ్డాయి. ఉషారాణి పలు అనువాదాలు చేశారు. ఆమె రచనల్లో కొన్ని హిందీలోనూ అనువాదమయ్యాయి. ఉషారాణి పంజాబ్‌కు చెందిన సుమీందర్‌సింగ్ భాటియాను ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి కూతురు సుజాత ఉన్నారు. సుమీందర్ సింగ్ 18 ఏళ్ల కిందట కన్నుమూశారు.


30% డిస్కౌంట్ కావాలా?

నవతెలంగాణ పుస్తక మిత్రలో చేరండి!
సంవత్సరానికి ఐదు వేలకి పైగా లాభం పొందండి!
వివరాలకు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి!
ఫోన్ : 9490099373/378



Fb Page : navatelanganapublishinghouse
website : www.navatelanganabooks.com

# దేవుడు భలే మాయగాడు!




రచయిత - **డా॥ వీరభద్రాచారి**

**పేజీలు : 224, వెల: రూ.150/-**

ప్రతులకు : విబిసి పొయిట్రీ సర్కిల్
ప్లాట్ నెం.503, సాయి లక్ష్మీ ప్లాజా,
చందానగర్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్
హైదరాబాద్-50, ఫోన్ : 9391310886

**డా॥** ఎ.వి. వీరభద్రాచారి పరిశోధకునిగా, కవిగా, విమర్శకునిగా రచయితగా జ్యోతిషశాస్త్ర పండితునిగా, బహుముఖ ప్రజ్ఞాశీలి. కె.శివారెడ్డి గారి కవిత్వం మీద పరిశోధించి పి.హెచ్.డి. పట్టాపొందారు. 1. ఆమె వేకువ 2. దర్పణం 3. మనోముఖం 4.జీవన స్పర్శ 5 అజేయుడు మానవుడే, అనే కవితా సంపుటాలు వీరభద్రాచారి ప్రచురించి పత్రికల, పాఠకుల ఆదరాభిమానాలు చూరగొన్నారు. విశ్వనాథ సత్యన్నారాయణ, డా॥ రావూరి భరద్వాజ, డా॥సి.నా.రె లాంటి పెద్దలచే సత్కారాలు అందుకొన్న వీరు ఈ కవితా సంపుటిలో దాదాపు 190కి పైగా వివిధ అంశాల్ని స్పృశిస్తూ చక్కటి కవితలు రాసారు. 'అవధాని' (తెనాలి)గారు ఈ కవితా సంపుటికి చక్కటి ముందుమాట రాసారు. మహాకల్లోలం, కరోనోపనిషత్, కవితలు, కోవిడ్ మహమ్మారిపై రాసిన కవితలు. అలాగే పాతజ్ఞాపకం, నల్లనిమేఘం, ఆధిపత్యం, పరిణామక్రమం, మృగం, మనుషులు రాలి పోతున్నారు. ఊతకర్ర, రుధిరం, స్నేహచక్రం, ఈ నగరంలో, అర్హత, జీవించాలి లాంటి కవితలు వస్తు -శిల్ప - ప్రాధాన్యతలతో శక్తివంతమైన భావ సంపదతో అలరిస్తాయి. కవి యొక్క చైతన్య పూరిత ప్రగతి శీల స్వభావాన్ని తెలియజేస్తాయి. **"ఈ రాజకీయ కుట్రలను నా కవిత్వం ధిక్కరిస్తుంది ? కవికంఠంలోనే విస్ఫోటనం ఉంది, విరహ వేదనా ఉంది"** అంటారు. కవిత (పేజి.114)లో **"ఒక మెత్తటి మెలుకువలో కొత్తగా స్వప్నిస్తూ జీవితాన్ని సుఖమయం చేయటానికి వస్తున్నా!"** అంటారు."వస్తున్నా" కవితలో (పే.జి.125). **"చరిత్రకు గొప్ప మలుపు అక్షరం అందిస్తుంది." "చరాచర ప్రపంచాల నేపథ్యం వికసింపజేస్తుంది". విశదపరుస్తూ విశ్వమంతా తిరుగుతుంది".** అంటారు. అక్షరం (పే.జి.154) కవితలో కవి. **"ఉద్యమాల ఉద్వేగం / ఉన్నచోట ఉండనీయదు. తండ్లాటలు తాపత్రయాలు/ తరతరాల చరిత్ర కెరుక!** అంటారు. స్పందన (పే.జి190) కవితలో. ఇలాంటి భావోస్ఫోరక కవితలెన్నెంటినో ఈ సంపుటిలో చదవి ఆనందించగలం. 70సం॥ వయస్సులోనూ ప్రపంచీకరణపైన, కరోనాపైనా, ప్రేమలపైనా కవిత్వం రాసే డా॥ఎ.వి. వీరభద్రాచారి అభినందనీయులు.

# హమ్ భీ దేఖేంగే

**(జామియా, అలీగడ్, జేఎన్‌యూ యూనివర్సిటీలపై దాడులు)**




**పేజీలు : 86 వెల : రూ 75/-**

ప్రతులకు : మలుపు బుక్స్, హైదరాబాద్
3-6-677/2 ప్లాట్ నెం. 302,
ఎమ్ఎస్‌కె టవర్స్ స్ట్రీనెం.11,
హిమాయత్ నగర్ -
హైదరాబాద్ - 500029.

"ఇఫ్లూ (ఇంగ్లీష్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటి), హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ, బెనారస్ హిందూ యూనివర్సిటీ, అలీఘర్ ముస్లిం యూనివర్సిటి, జె.ఎన్.యూ జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీల్లో విద్యార్థుల ఆందోళనలు కుల-మత దాడులు, పోలీసులు, గుండాలు క్యాంపస్‌లో ప్రవేశించి చేసిన మారణకాండ గత దశాబ్ద కాలంగా సాగుతోంది" అంటారు ఇఫ్లూ మాజీ ప్రొఫెసర్ సుశీతారు.

"భిన్నమైన విశ్వవిద్యాలయాలు" అంటూ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ డా॥ రోమిలాథాపర్ వ్యాసం ఈ పుస్తకానికి నిండు తనం తెచ్చింది. విద్యా బోధన ఏ పాఠాలు బోధన చేయాలి? ఏ రకమైన సిలబస్ ఉండాలి? విద్యార్థుల సమస్యలు వివరించారు ఈ వ్యాసంలో. ప్రశ్నించే తత్వాన్ని ఈ ప్రభుత్వాలు జీర్ణించుకోలేక పోతున్నాయంటారు ఆమె.

"రక్తంతో తడిసిన ఈ ఆదివారం" అనే పీపుల్స్ యూనియన్ ఫర్ డెమొక్రటిక్ రైట్స్ వారి వ్యాసంలో 13-15 డిసెంబర్ 2019 జామియా మిలియాం ఇస్లామియాలో పోలీసుల ఘాతుకాలు (పేజి.26) విపులంగా రాసారు. అలాగే పార్లమెంట్ - ప్రజలు - పౌరసత్వ సవరణ చట్ట వ్యతిరేక ఆందోళన (పే.జి.67) వ్యాసం కూడా ఆలోచింపజేస్తుంది. యు.పి. యూనివర్సిటీల్లోని విద్యార్థుల ఆందోళనలు .. పోలీసుల రాక్షసకాండ యొక్క దారుణాల్ని కార్వాన్ ఎమొహబ్బత్, ఇండియన్ కల్చరల్ ఫోరం వారి నిజనిర్ధారణ నివేదిక, అట్ట వెనుక ఎన్.వేణుగోపాల్ పుస్తక పరిచయం ఉంది. రాజకీయ అధ్యయన వాదులకు, విద్యార్థులకు - ఉద్యమ శ్రేయోభిలాషులకు చక్కటి కరదీపిక ఈ పుస్తకం.

క్లాసిక్స్

# ప్రశ్నించే వాడే స్పార్టకస్



స్పార్టకస్ చరిత్రలో గొప్ప పోరాట యోధుడు. బానిసల పక్షాన యజమానులపై తిరుగుబాటు చేసిన మహోన్నత నాయకుడు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, సమానత్వం కోసం ప్రాణాలర్పించాడు. స్పార్టకస్ వీరోచిత చరిత్రకు మార్క్స్ మహనీయుడు ముగ్ధుడయ్యాడు. బహుశా అందుకే కావచ్చు, స్పార్టకస్‌ను తన హీరోలలో ఒకరిగా చెప్పుకున్నాడు. "ప్రాచీన చరిత్రలో గొప్ప వ్యక్తిగా, పురాతన శ్రామికుల నిజమైన ప్రతినిధి స్పార్టకస్" అని ఆ వీరుడిని మార్క్స్ కొనియాడారు.

ఆనాటి సమాజంలో ఒకరి నుంచి మరొకరికి అమ్మకం ద్వారా వచ్చిన బానిసల్లో స్పార్టకస్ ఒకరు. మల్ల యుద్ధంలో ఆరితేరిన వ్యక్తి. యుద్ధ రణరంగంలో మరణం తప్పదని తెలుసు. 'అయినా జీవించాలి' అనుకుంటాడు. తనకోసం, తనవారి కోసం, తను ప్రేమించే ఈ ప్రపంచం కోసం జీవించాలి అనుకుంటాడు. వారి కోసం పోరాడాలి అనుకుంటాడు. ఎందుకంటే తన తండ్రి, తన తాత.. ఎవరూ స్వేచ్ఛా వాయువులతో ఒక్క క్షణం జీవించ లేదని, బానిసగా స్వీయ అనుభవంలో తాను తెలుసుకున్నాడు కాబట్టి. బతకడం వేరు.. జీవించడం వేరు. బతకడం అంటే ఏదోలా బతికేస్తం. జీవించడం అంటే కష్టం. దాన్ని సార్థకం చేసుకోవడం ఇంకా కష్టం. జీవించడంలోని ప్రేమను, ఆ మాధ్యుర్యాన్ని, గొప్ప తనాన్ని గుర్తించడం, దానిని పొందడం కోసం స్పార్టకస్ పోరాడారు. కాబట్టే జీవించి పోరాడి మానవాళి చరిత్రలో ఇంకా జీవించి ఉన్నాడు. పోరాటాలు ఉన్నంత కాలం ఈ సమాజం కోసం ప్రేమను పంచుతూనే ఉంటాడు. ఆ ప్రేమను బతికించడం కోసం పోరాటాలు ఎలా చేయాలో చెబుతూనే ఉంటాడు. బానిస సమాజం నుంచి నేటి సమాజం వరకు ఆయనలాంటి స్పార్టకస్‌లెందరో పుట్టారు. వారంతా వివిధ మార్గాల్లో పోరాడుతూ వొచ్చారు. అలా చరిత్రలో నిలబడ్డారు. కాలంతోపాటు స్వరూపం మారింది అంతే. వివిధ రూపాలలో రాజ్య క్రూర అణచివేతలపై, శ్రమ దోపిడీపై పోరాడటం జరుగుతూనే ఉంది.

రోమన్ సామ్రాజ్యంలో బానిసలకు నాయకత్వం వహించాడు స్పార్టకస్. కనీస స్వేచ్ఛలేని రాజ్యం. తమ అభిప్రాయాన్ని ప్రకటించలేని దీనస్థితి. మనుషుల్ని పనిముట్లుగా చూస్తున్నా కాలం. శ్రమని యధేచ్ఛగా దోపిడీ చేస్తున్న తరుణంలో స్పార్టకస్ తిరుగుబాటును రాజ్యం అంగీకరిస్తుందా? లేదు అంగీకరించదు. శిలువకు వేలాడదీసి క్రూరమైన హింసతో బానిసల్ని అణచి వేయడం ఆనాటి రాజ్యధర్మం. హింస ద్వారా బానిసల్ని లొంగ తీసుకోవడం, హత్యలు చేయడం రాజ్యం చేసే ఆకృత్యాల్లో ప్రధానమైనవి. మనిషిని ప్రేమగా చూడడం అనేది ఎడారిలో ఒయాసిస్సు లాంటిదే. "ప్రేమతో కూడిన సమాజం నిర్మించ బడాలి. దోపిడీ పీడనలేని బతుకులు కావాలని" స్పార్టకస్ కోరుకున్నాడు. స్పార్టకస్ ఆలోచనలకు ఆయన సహచరి వరీనీయా మద్దతు ఉంది. స్వతంత్ర ఆలోచనా పరులైన వరీనీయా జీవితాన్ని పంచుకోవడంతో పాటు స్పార్టకస్ ఆలోచన విధానాన్ని కొనసాగించింది. వారిలో ఒకరు చనిపోతే మరొకరు చనిపోకూడదని, వారి జ్ఞాపకాల్ని పదిలపరచడం కోసం మరొకరు జీవించాలనుకున్నారు.

ఉన్నతమైన ఆలోచనల నుంచి వీరుడిగా ధీరుడిగా తీర్చిదిద్దబడి బానిసల తిరుగుబాటుకు నాయకత్వం వహించి, యుద్ధంలో వీరోచితమైన చావు పొందాడు స్పార్టకస్. ముక్కలు ముక్కలుగా నరికి చంపి అతడిని రోమన్ సామ్రాజ్యం గొప్పలుగా చెప్పుకుంది. స్పార్టకస్ భౌతికంగా దూరమైనా రోమన్ సామ్రాజ్యంలో పెను తుఫానుకు కేంద్రం అయ్యాడు. ప్రజలు ఆయనను సొంతం చేసుకున్నారు. స్పార్టకస్ చనిపోలేదు. ప్రపంచ విప్లవాల్లో జీవించే ఉన్నాడు. ఆనాటి ఆయన తిరుగుబాటు తత్వం, ప్రేమ, దయ, కరుణ, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం అన్నింటిని కోరుకుంటున్న ప్రతి ఒక్కరూ.. ప్రశ్నిస్తున్న గొంతుకలంతా స్పార్టకస్ లే.

ప్రజాస్వామ్య భారతవనిలో వ్యవసాయ వ్యతిరేక చట్టాల రద్దు కోసం కొనసాగుతున్న మహత్తర పోరులో 200మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ చట్టాల వల్ల రైతులు కూలీలవుతారు. కార్పొరేట్ వ్యవసాయ యజమానుల చేతిలో క్రమంగా బానిసలుగా మారే ప్రమాదం రాబోతుంది. ఈ ప్రమాదం నుంచి బయట పడేందుకు ప్రతి ఒక్కరూ స్పార్టకస్ కావాలి. స్పార్టకస్ స్ఫూర్తి మనకవసరం.

– ఎం. రమేష్ రాజా
సెల్:7893230218

## నవతెలంగాణ పుస్తక ప్రదర్శనలు




కామారెడ్డిలో పుస్తక ప్రదర్శన



సంగారెడ్డిలో పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న డీఎస్పీ బాలాజీ, సిఐ రమేష్



నల్గొండలో పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న ఎస్పీ రంగనాథ్

# తెలంగాణ గ్రంథాలయాల అభివృద్ధికి

– ఆయాచితం శ్రీధర్



**ఆయాచితం శ్రీధర్**
తెలంగాణ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు

**కిటికి :** నమస్కారం సార్! మీ కుటుంబ నేపథ్యం చెప్పండి!

**శ్రీధర్ :** మాది కామారెడ్డి జిల్లా, రాధాల రామారెడ్డి గ్రామం. 1955లో జన్మించాను. మా నాన్నగారు ఆయాచితం శంకరశాస్త్రి అమ్మ రాజభాయి. హైస్కూల్ చదువు మా గ్రామంలోనే జరిగింది. కామారెడ్డిలో కాలేజి చదువు పూర్తి చేసుకొని ఉస్మానియాలో పి.జి చేసాను (ఎమ్.ఏ) కాకతీయ విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేసాను. దాదాపు 30సం॥ అధ్యాపక వృత్తిలో 30సం॥లు అధ్యాపక వృత్తిలో ఉన్నాను. ప్రవృత్తిగా వ్యాసాలు రాయడం, పరిశోధనలు చేయడం.

**కిటికి :** మీరు చాలా పుస్తకాలు చదివారు. రాసారు. మీరు రాసిన ముఖ్య పుస్తకాలు 1, 2 చెప్పండి!

**శ్రీధర్ :** 1. తెలుగు సాహిత్యం – ప్రభుత్వ ఆంక్షలు 2. స్వరాజ్యరథం అజ్ఞాత రచయిత పుస్తకాన్ని వెలుగులోకి తెచ్చాను.. (సోమరాజు రామానుజరావు నాటకం అది) ఈ గ్రంథాన్ని మొదలి నాగభూషణ శర్మ, చాట్ల శ్రీరాములు లాంటి పెద్దలు ప్రశంసించారు.

**కిటికి :** మీరు నిర్వహించిన పదవులు ...?

**శ్రీధర్ :** ప్రస్తుతం గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ (తెలంగాణ రాష్ట్రం)గా ఉన్నాను.

ఉస్మానియా ఓరియంటల్ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యునిగా ఉన్నాను.

ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల అధ్యక్షునిగా పని చేసాను. (వామపక్ష విద్యార్థి సంఘంలో)

పలు ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నాను. జైలు జీవితం గడిపాను. పలు కేసులు ఎదుర్కొన్నాను.

తొలి – మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధనా ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నాను. అరెస్ట్‌లు, జైలు శిక్షలు అనుభవించాను.

**కిటికి :** మిమ్మల్ని ప్రభావితం చేసిన మంచి పుస్తకాలేమిటి ?

**శ్రీధర్ :** శ్రీ శ్రీ "మహాప్రస్థానం" తరిమెల నాగిరెడ్డి "తాకట్టులో భారతదేశం" – "పుచ్చలపల్లి సుందరయ్య" తెలంగాణ సాయుధ పోరాటం – వాస్తవాలు – గుణపాఠాలు" బుక్స్ నన్నెంతో ప్రభావితం చేసాయి.

**కిటికి :** మిమ్మల్ని ప్రభావితం చేసిన నాటి నాయకులెవరు?

**శ్రీధర్ :** జంపాల చంద్రశేఖర ప్రసాద్ – చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, చట్ట సభల్లో గుమ్మడి నరసయ్య, తరిమెల నాగిరెడ్డి తదితరులు ...

**కిటికి :** "ప్రభుత్వం" నుండి మీకు సహకారం ఎలా వుంది.? కొత్త పుస్తకాలు కొనుగోళ్ళు ఎప్పుడు ?

**శ్రీధర్ :** ఎంతో సహకారం, చేయూత వుంది మన సీఎం కేసీఆర్ గారు గ్రంథాలయాల అభివృద్ధిపై చాలా స్పష్టంగా ఉన్నారు. 'పాఠకుల అభిరుచులు, అవసరాలు దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేయండి. అని ఆదేశించారు.. మొక్కుబడి కార్యక్రమాలు వద్దు' అన్నారు. అన్ని జిల్లాల్లో సొంత భవనాలు, ఉద్యోగులు వుండేలా కృషి చేస్తున్నారు. 33 జిల్లాల్లో 2 జిల్లాల్లో గ్రంథాలయ సంస్థలు (నారాయణపేట-ములుగు) ఏర్పాటు కావాల్సి ఉంది. 2020-2021 పుస్తకాలు కొనుగోళ్ళు నోటిఫికేషన్ త్వరలో వెలువడనుంది.

**కిటికి :** ఎవరైనా పేద రచయిత పుస్తకావిష్కరణకు ఉచితంగా గ్రంథాలయ మీటింగ్ హాల్ ఇచ్చే ఏర్పాటు చెయ్యొచ్చుగదా.?

**శ్రీధర్ :** సాహిత్య సభలు జరిపిస్తున్నాం – పరిశీలిస్తాం! (నవ్వుతూ)

కిటికి : ధన్యవాదాలు. శెలవు

**– ఇంటర్వ్యూ: తంగిరాల చక్రవర్తి**

# చరిత్ర సృష్టించిన రైతు మహోద్యమం




**పేజీలు : 64, వెల: రూ.50/-**

ప్రతులకు : నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్,
21/1,ఆజామాబాద్, ఆర్‌టిసి క్రాస్‌రోడ్, హైదరాబాద్-20,
ఫోన్ : 9490099378/373

ఢిల్లీ నగర శివార్లలో వందరోజులుకు పైగా రైతాంగం బ్రహ్మాండమైన ఉద్యమం సాగిస్తున్నారు. రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ బిల్లులు రద్దు చేయాలని, విద్యుత్ బిల్లు ఉపసంహరించాలని వారి ప్రధాన డిమాండ్.

రాజస్థాన్, యూపి, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లోని రైతాంగం లక్షల్లో ఢిల్లీ చేరుకొని ఉద్యమిస్తున్నారు. ఈ పుస్తకంలో సీతారాం ఏచూరి, హన్నన్‌మొల్ల, బి. వెంకట్, పి.కృష్ణప్రసాద్, సారంపల్లి మల్లారెడ్డి, తమ్మినేని వీరభద్రం, టి.సాగర్, పాలడగు భాస్కర్ ఉత్సాపట్నాయక్, ప్రొ.రామ్‌కుమార్, టి.మోహన్‌రావు, దీపక్ జాన్సన్ గారులు పరిశోధనాత్మకంగా రైతాంగం సమస్యలు వ్యవసాయంలోని కష్ట నష్టాలపై రాసిన వ్యాసాలున్నాయి. మోడి ప్రభుత్వం రైతాంగ ఉద్యమాన్ని కాదని కార్పోరేట్ శక్తులకు అనుకూల విధానాలు చట్టాలుగా ముందుకు తెస్తోంది. కనీస మద్దతు ధర కావాలని, విద్యుత్ చట్టాలు ఎత్తివేయాలని, భూముల్ని కార్పోరేట్స్‌కు కట్ట బెట్టరాదని ఉద్యమిస్తున్నారు. 95 వ్యవసాయ సంస్కరణలు (డబ్ల్యూటిఓ)కు పరాకాష్ట 5-6-2020 కేంద్ర వ్యవసాయచట్టాలు.. అదానీ, అంబానీ మాల్స్ దుకాణాల ముందు పికెటింగ్‌లు రైతాంగం జరిపారు. ఆగస్ట్ 9 జైలుభరో పిలుపులో దేశంలోని 600 జిల్లాలో లక్షలాది రైతులు పాల్గొన్నారు. ఈ దేశంలో 71 కోట్ల మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడ్డారు 40 కోట్ల ఎకరాల సాగుభూమి, 15 కోట్ల కమతాలతో, 68శాతం చిన్న సన్న కారు రైతులతో మన వ్యవసాయం నిండి వుంది. బి.జె.పి. మోడీ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ చట్టాల వల్ల వ్యవసాయంలో ప్రభుత్వ జోక్యం క్రమంగా కనుమరుగవుతోంది. బ్యాంక్ రుణాలు, మద్దతు ధరకు కొనుగోళ్ళు, ఎరువులు, పురుగు మందుల సబ్సీడీలు, నీరు, విద్యుత్ మార్కెట్ రవాణా లాంటి మౌలిక వసతుల కల్పన నుండి ప్రభుత్వం తప్పుకుంటోంది. రుణమాఫీ విపత్కర స్థితిలో సహాయం చేయకపోవడం కిసాన్ యోజన, రైతుబంధు, పథకాలు మాయమవుతాయి. కంపెనీలు రైతుభూముల్ని కాజేస్తాయి. తక్కువ ధరకు పంటను కొంటాయి. లాభాపేక్షతో రైతుల్ని కూలీలు చేసే కేంద్ర పాలకుల విధానాలపై రైతుల ఉద్యమిస్తున్నారు. దేశంలో 23 కోట్ల రేషన్ కార్డులు. 85 కోట్ల మంది లబ్ధిదారులు ప్రభుత్వాలు ఇచ్చే ఆహారధాన్యాలపై ఆధార పడి జీవిస్తున్నారు. రేపటిరోజు ఎఫ్‌సిఐల ద్వారా కొనుగోళ్ళు ఆపివేస్తే ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రశ్నార్థకం అవుతుంది. కార్పోరేట్ షాపింగ్‌మాల్స్‌లో కొనాల్సిందే!! (వారి హెచ్చురేట్లుకు) 1991 జనాభా 85 కోట్ల ఆహారధాన్యల ఉత్పత్తి 18 కోట్ల టన్నులు.. 2019కి జనాభా 136 కోట్లు ఆహారధాన్యాల ఉత్పత్తి 28 కోట్లు టన్నులు.. భారత్ విదేశ, దేశీయ రుణం, 38 లక్షల కోట్లు. నిత్యావసరాలు డబుల్‌రేట్లు అయ్యాయి. రోజుకు 2000 వేలమంది రైతులు ఆస్తుల అమ్మి వలసలు పోతున్నారు. ఈదేశంలో రిలయన్స్, ఆదాని, పతాంజలి, టాటా, బిర్లా .. బేయర్, డీర్, సిన్‌జెంట్, కార్పోరేట్ సంస్థలు రైతుల భూములు కాజేయాలని ఎగుమతి ఆధారిత పంటల్ని ప్రాసెస్ చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేసి లాభాలు గడించాలని చూస్తున్నాయి. పాలు, మాంసం, పప్పులు వరి, పంచదార లాంటివి మన రైతాంగం అద్భుతంగా ఉత్పత్తి చేస్తున్నారు. అవి సామాన్యులకు అందని రీతిలో ధరలు రాబోతాయి. ఇలాంటి మోడి చేసే వినాశకర చట్టాల్ని పద్ధతుల్ని ఈ చిన్న పుస్తకంలో విలువైన సమాచారంతో నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ అందించింది.

## ఈ పుస్తకాల సెట్టు 50 శాతానికే..


ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం -250/-


స్టాలిన్ యుగం 40/-



భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమప్రస్థానం -250



సుందరయ్య రచనల సంకలనం -50/-


ఓ కమ్యూనిస్టు జ్ఞాపకాలు -60/-



ఉద్యమమే ఊపిరిగా -100/-



నా జ్ఞాపకాలు 60/-



నా ప్రజా జీవితం 75/-


కామ్రేడ్ డివిస్ - 20/-



విమలరణదేవి - 20/-



ఎర్రజెండాను రక్షించుకుందాం -40/-



చైత్రయాత -100/-



హెూచిమిన్ -45/-

**1010/- రూ॥**
విలువైన పుస్తకాలు
కేవలం**500/-** రూ॥లకే
ఈ సదవకాశం
**మార్చి 31 వరకు**

## కొత్త పుస్తకాలు




### కళ్యాణి కథ

రచయిత : **రంగనాయకమ్మ**
ప్రచురణ : స్వీట్ హోమ్ పబ్లికేషన్స్
పేజీలు : 328, వెల : రూ. 100/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099378




### తొవ్వ ముచ్చట్లు (భాగం-6)

రచయిత : **జయధీర్ తిరుమలరావు**
ప్రచురణ : సాహితీ సర్కిల్
పేజీలు : 158, వెల : రూ. 150/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099378




### భారతీయుల మూలాలు

రచయిత : **మర్ల విజయకుమార్**
ప్రచురణ : పీకాక్ బుక్స్
పేజీలు : 159, వెల : రూ. 150/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099378




### ఆమె (స్ఫూర్తిమంతమైన మహిళల సక్సెస్ స్టోరీలు)

రచయిత : **వినోద్ మామిడాల**
ప్రచురణ : ఉమెన్ టూడే పబ్లికేషన్స్
పేజీలు : 142, వెల : రూ. 130/-
ప్రతులకు : నవతెలంగాణ,
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099378




### రోసా లక్సెంబర్గ్ (సంస్కరణా, విప్లవమా?)

రచయిత : **ఎ.గాంధి**
ప్రచురణ : పీకాక్ బుక్స్
పేజీలు : 96, వెల : రూ. 75/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099378




### లద్దా (దళిత కవిత్వం)

రచయిత : **వేముల ఎల్లయ్య**
ప్రచురణ : ముల్కి బుక్స్
పేజీలు : 268, వెల : రూ. 300/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099378




### అంతర్వీక్షణం (సాహిత్య వ్యాసాలు)

రచయిత : **డా. రూప్‌కుమార్ డబ్బీకార్**
ప్రచురణ : పాలపిట్టబుక్స్
పేజీలు : 175, వెల : రూ. 150/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099378




### అసత్యానికి ఆవల (నవల)

రచయిత : **కాశీభట్ల వేణుగోపాల్**
ప్రచురణ : అన్వీక్షికి పబ్లిషర్స్ ప్రై.లి
పేజీలు : 156, వెల : రూ. 200/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099378




### అశ్రుధార (రుబాయీలు)

రచయిత : **పెన్నా శివరామకృష్ణ**
ప్రచురణ : ప్రవాహినీ ప్రచురణలు
పేజీలు : 139, వెల : రూ. 100/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099378




### ఊరికి దక్షిణాన.. (నవల)

రచయిత : **శరణ్ కుమార్ లింబాలే**
ప్రచురణ : అన్వీక్షికి పబ్లిషర్స్ ప్రై.లి
పేజీలు : 152, వెల : రూ. 150/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099378

## కొత్త పుస్తకాలు ...

## New Arrivals ...




**లెనిన్‌తో పదినెలలు**

రచయిత: ఆల్బర్ట్ రీస్ విలయమ్స్

తెలుగు: పుప్పల లక్ష్మణరావు

పేజీలు: 64, వెల: రూ. 75/-




**అడ్డగోలు అర్థశాస్త్రం**

రచయిత: అశోక్‌మిత్ర

తెలుగు: కొందూరి వీరయ్య

పేజీలు: 104, వెల: రూ. 120/-




**జైత్రయాత్ర**

రచన: వరవరరావు

పేజీలు: 296, వెల: రూ. 250/-




**విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు మహోద్యమం**

రచన: సి.హెచ్. నరసింగరావు

పేజీలు: 168, వెల: రూ. 100/-




**తొలిభారతీయులు**

రచన: టోని జోసెఫ్

పేజీలు: 212, వెల: రూ. 299/-




**కవిత్వం చర్చనీయాంశాలు**

రచన: జి.లక్ష్మీ నరసయ్య

పేజీలు: 364, వెల: రూ. 380/-




**ఎలియనేషన్**

రచయిత: రావు కృష్ణారావు

పేజీలు: 143, వెల: రూ. 120/-




**మొహర్** (ముస్లిం స్త్రీల తొలి తెలుగు కథా సంకలనం)

రచన: షాజహానా

పేజీలు: 225, వెల: రూ. 200/-

**ప్రతులకు: నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్, 21/1, ఆజామాబాద్, ఆర్‌టిసి క్రాస్‌రోడ్, హైదరాబాద్-20, ఫోన్: 9490099378/373**

## సంస్కృతి రత్న డా॥ కె.ధర్మారావు








సంస్కృతి రత్న డా॥ కె.ధర్మారావు 58 వసంతాల అవిరళ కళా కృషీ వలుడు. తెలుగు సినీ సాంస్కృతిక అంతర్జాతీయ కార్యక్రమ నిర్వహకులు, ఫిలిం సెన్సార్ బోర్డు (2సార్లు) పూర్వ సభ్యులు, నంది ఫిలిం టి.వి. అవార్డుల పూర్వ జ్యూరి సభ్యులు. ప్రపంచ వ్యాప్తంగా 36 అసోసియేషన్స్‌కు వివిధ హోదాలలో పనిచేసారు. అగ్ర దేశాధినేతలు, రాష్ట్ర గవర్నర్లు, ముఖ్యమంత్రులు, శాసన సభాపతుల ద్వారా సాంస్కృతిక, కళలకు సంబంధిత ఎన్నో గౌరవాలు పొందారు. ఈ రచయిత రాసిన **“86 వసంతాల తెలుగు సినిమా”** గ్రంథాన్ని భారత ఉపరాష్ట్రపతి ఆవిష్కరణ చేసారు. దీన్ని సూపర్ స్టార్ కృష్ణ, విజయనిర్మల దంపతులకు అంకితం చేసారు. మూకీ యుగం క్లుప్త పరిచయం నుండి 1932-2018 వరకు సమగ్ర తెలుగు సినీ చరిత్రతో నిర్మితమైంది ఈ గ్రంథం. దీన్ని పత్రికా ప్రముఖులు పద్మవిభూషణ్ డా॥ రామోజీరావుగారు, పొత్తూరి వెంకటేశ్వరరావు, తెలుగు సినీరంగ ప్రముఖుల అభిమానాన్ని పొందింది. టిఎస్ఆర్-టివి9 ఉత్తమ సినీ గ్రంథం అవార్డు, న్యూమాంక్స్ కింపూ (తెలంగాణ రాష్ట్రశాఖ) ఉత్తమ రచన - సినీ ఎన్‌సైక్లోపీడియా అవార్డు ఈ గ్రంథం పొందింది. వీరి రజతోత్సవ ఆధ్యాత్మిక సేవలకు స్వర్ణకంకణ పురస్కారం, స్వర్ణోత్సవ సేవలకు 4 ప్రపంచ రికార్డులు, గౌరవ డాక్టరేట్‌లు లభించాయి.





